పౌరసరఫరాలశాఖ విస్తృత తనిఖీలు

జాగరం డీలర్‌పై 6ఎ కేసునమోదు

విశాలాంధ్ర-జామి: గతంలో ఎన్నడూ లేని విదంగా స్థానిక పౌరసరఫరాలశాఖ డిప్యూటీ తహశీల్దార్ వి.వి.ఎస్ మూర్తి మండలంలోని పలు చౌకధరల దుఖాణాలపైన రేండు రోజులుగా దాడులు చేయడమే కాకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో తనిఖీలను నిర్వహించారు. జాగరం, అలమండ, గొడుకొమ్ము గ్రామాలలో డిపోలలలో తనిఖీలను నిర్వహించారు. జాగరం డిపోలో సరుకులు రికార్డులకన్నా తక్కువగా ఉండడం గుర్తించి 6ఎ కేసు నమోదు చేసారు. ఈడిపో బాధ్యతలను పావాడ డీలర్‌కు అప్పగించారు. డిపోలో ఉన్న సరుకును లెక్కించి అప్పగించారు. అలాగే గొడుకొమ్ము గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసారు. కేంద్రంలో వచ్చిన సరుకులను పరిశీలన చేసారు. ఏవిదంగా సరఫరా చేస్తున్నారో రికార్డులను పరిశీలించారు.

ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే ఏం చేస్తుందీ ప్రభుత్వం..?

డయేరియా అరికట్టలేని దౌర్భగ్య స్థితిలో వైద్యవ్యవస్థ

స్థానిక ఎమ్మెల్యే, వైద్యశాఖామంత్రి ఎక్కడ..?

విలేఖరుల సమావేశంలో జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను, మాజీ డిప్యూటీ సిఎం రాజన్న

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో డయేరియా వచ్చి ప్రజలు పిట్టల్లా రాలిపోతున్నా, అరికట్టలేని దౌర్భగ్య స్థితిలో ఈరాష్ట్ర ప్రభుత్వం ఉందని, ప్రజలు వల్లకాటికి పోతున్నా వైద్యశాఖా పరంగా ఆదుకోలేని దుస్థితి జిల్లాలో ఏర్పడిందని జెడ్పీచైర్మన్ చిన్న శ్రీను, మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొరలు విమర్శించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ ఈనెల 3నుంచి సాలూరు నియోజకవర్గంలో డయేరియా సోకి ప్రజలు అల్లాడిపోయారని, అలాగే ఈనెల 13న గుర్లలో డయేరియా ఉధృతంగా రావడంతో తమ నివేదిక ప్రకారం 11మంది వరకు మరణించారని అన్నారు. కానీ ప్రభుత్వం ఈచావులకు అనేక కారణాలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. డయేరియా ఇంతలా వ్యాప్తి చెందినా వైద్యశాఖలో కనీసం చలనం లేదన్నారు. ఆయా గ్రామాలలో పేరుకు మాత్రమే శిబిరాలు ఏర్పాటు చేసారని, తాము గతంలో నాడునేడు పథకంలో ఇచ్చిన పాఠశాల బెంచీలను మంచా లుగా, కర్రలను ఐవి స్టాండ్‌లుగా వినియోగించే దౌర్భగ్యం ఈప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. డయేరియా రోగులకు అవసరమైన బయోటాయ్‌లెట్‌లను కూడా ఏర్పాటు చేయలేదని, రోగులు తమ మంచాలను తామే తెచ్చుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం ఈపరిస్థితిని చూస్తే రాష్ట్రంలో ఆరోగ్య వ్యవస్థ ఎంతలా నిర్వీర్యం అయిందో తెలుస్తుందన్నారు. తమ హాయాంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సచివాలయ పరిదిలో వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఆరోగ్య సిబ్బందిని గ్రామాలలోనే ఏర్పాటు చేసామని గుర్తు చేసారు. అలాగే ప్రతీ నెలా ఇంటింటికి ఆరోగ్య కార్యకర్తలను వైద్యులను సైతం పంపించి ఆరోగ్య సర్వే చేయించామన్నారు. వైద్య వ్యవస్థను పూర్తిగా ఈప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు.

ఎంతమంది మరణిస్తే వైద్య శాఖామంత్రి వస్తారో..!

డయేరియా సోకి 11మంది మరణించగా, పదుల సంఖ్యలో రోగులు చికిత్సలు పొందుతున్నారు. అలాగే ఇతర గ్రామాలలో డయేరియా లక్షణాలు కనిపిస్తున్నాయని, ఇంత జరుగుతున్నా రాష్ట్ర వైద్యశాఖామంత్రి ఇక్కడకు రాకపోవడం అత్యంత దారుణమన్నారు. ఎంతమంది మరణినిస్తే వైద్య మంత్రి వస్తారోనని అన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే ఇప్పటి వరకు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తాము ఎన్నికలకు ముందే ప్రజలకు వివరించామని, స్థానికంగా అందుబాటులో ఉండని నేతలను ఎన్నుకోవద్దని చెప్పామన్నారు. ప్రజలు మా మాట పట్టించుకోకపోవడంతో ఇప్పుడు బాధ పడుతున్నారని అన్నారు. మృతుల కుటంబాలను ఆర్ధికంగా ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఈసమావేశంలో వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహిండ్‌కుమార్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానం

ఎంపిపి మామిడి అప్పలనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : జాతీయ స్వచ్ఛంద రక్తదాన మాసోత్సవంలో భాగంగా రక్తదాతల జ్ఞాపకార్థం శనివారం స్థానిక విజయ బ్లడ్ బ్యాంకు నందు గాంధీ డోనర్స్ క్లబ్ రక్తదాన శిబిరం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన విజయనగరం మండల ప్రజా పరిషత్ (ఎం.పి.పి.) అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. ఆరోగ్యంగవున్న ప్రతీ ఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని, తద్వారా అనేకుల ప్రాణాలను కాపాడినవారవ్వడమే కాకుండా రక్తదాతలు మరింత ఆరోగ్యంగా ఉండగలరని అన్నారు. రక్తదాన ఉద్యమాన్ని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. శిబిరంలో రక్తదాత బి. సుభాష్ తన తల్లి తండ్రుల పేరిట 55వ సారి రక్తదానం చేసారు. అనంతరం రక్తదాతలను జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఉపాధ్యక్షులు కె. దయానంద్ ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, పట్టణ అధ్యక్షులు పెద్దాడ హరీష్, విజయ బ్లడ్ బ్యాంకు ప్రతినిధి పి. శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలి

ఎంఈఓ జగదీశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ: పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చదువు సామ ర్థ్యాలపై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు దృష్టి సారించాలని మండల విద్యాశాఖ అధికారి జి.జగదీశ్వరరావు అన్నారు. మండలంలోని పెద్ద కృష్ణరాజపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను టాయిలెట్స్ను పరిశీలించారు.పాఠశాల ఆవరణలో వున్న పాడుబడిన బావి ఉండడంతో దానివలన విద్యార్థులకు ఇటువంటి అఘాయిత్యం జరగకుండా దానిపైన ఇనప మెస్ వేయడానికి పాఠశాల యాజమాన్య కమిటీ ఉపాధ్యాయులతో మాట్లాడారు,తరగతిగది నిర్వహణ,విద్యార్థుల సామర్థ్యాలు,ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్లు, డైరీలు, పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు,విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలనలో భాగంగా తెలుగు వాచకం 4వ తరగతిలో గల నత్య మహిమ,అనే పాఠంను విద్యార్థులచే చదివించారు.అన్ని తరగతులకు వారి సామర్థ్యాల మేరకు ఉక్త లేఖనం లేఖనం పెట్టారు.అనంతరం పీఎం పోషణ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం ఎండిఎం గది నందు ఉంచాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు.ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్ వ్రాసినప్పుడు పాఠం పేరు,తేదీలు, వేసి వ్రాయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్పి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : సంకల్పం అనే కార్యక్రమాన్ని విజయనగరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శృంగవరపుకోట పరిధిలో అన్ని జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో చేస్తున్నాం ఈ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల తో నిర్వహించినట్లు సిఐ వివిఎన్ మూర్తి తెలియజేశారు. కార్యక్రమంలో డ్రగ్స్ వాడకం వలన జరిగే దుష్పరినామాలు, వాడేటువంటి పరిస్థితులు శరీరం మరియు మనసు మీద చూపే తీవ్ర ప్రభావాల గురించి, కుటుంబ ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యల గురించి ఎన్ డి పి ఎస్ చట్టాల గురించి వీడియోలు పాంప్లెట్స్, ఫ్లెక్సీల రూపంలో, క్విజ్‌రూపంలో పిల్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాంటీ డ్రగ్స్ కమిటీ (స్టూడెంట్స్ టీచర్స్ మరియు పోలీస్), డ్రగ్స్ కంప్లైంట్స్ బాక్స్ కాలేజీలో ఏర్పాటు చేయడమైనది. సైబర్ నేరాల గురించి, పోస్కో చట్టాల గురించి వివరించడం జరిగింది.

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో కొండవెలగాడ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలం కొండవెలగాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో సత్తాచాటారని పీడీ పతివాడ శ్రీనివాసరావు శనివారం వెల్లడించారు. మజ్జి మణికంఠ 65 కేజీల విభాగంలో బంగారు పతకం సారి రామాంజనేయులు 65 కేజీల విభాగంలో రజత పతకం సాధించారు. వీరు నవంబరు 16 నుంచి 22వరకూ ఉత్తరప్రదేశ్ లో నిర్వహించనున్న జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా హెచ్ ఎం జ్ఞాన శంకర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పతకాల సాధించిన క్రీడాకారులను అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల జ్యోతిబాపూలె బీసీ బాలికల గురు కుల పాఠశాల, జూనియర్ కళా శాల విద్యార్థునులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్, వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. 18న నిర్వహించిన ఎంపిక పోటీలలో కె అమూల్య, బి లలిత హ్యాండ్ బాల్, బి అను వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమా మోహిని శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రిన్సిపాల్, అధ్యాపకలు, సిబ్బంది అభినందించారు.

కంటైనర్ లారీ ఢీకొని ఇరువురు మృతి

మరో ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం ప్లై ఓవర్ బ్రిడ్జి దరి లో కంటైనర్ లారీ ఢీకొని ఇరువురు మృతి చెందగా,మరో ఇరువురికి గాయాలు అయిన సంఘటన లో పట్టణ సీఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. .మండలం మెట్టవలస గ్రామానికి చెందిన కర్రి సత్యనారాయణ తన కుమార్తె శిరీష న్యూడిల్స్ తెమ్మని చెప్పడంతో మెట్టవలస నుండి బొబ్బిలి వచ్చి నూడిల్స్ తీసుకొని తిరిగి సొంత గ్రామము మెట్టవలస టీవీఎస్ మోటార్ సైకిల్ పై వెళుతుండగా ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద అదే గ్రామానికి చెందిన విశాల్, జస్వంత్ లిఫ్ట్ అడగడంతో టీవీఎస్ మోటార్ సైకిల్ ఎక్కించుకొని వెళుతుండగా ప్లై ఓవర్ బ్రిడ్జి దాటుతుండగా అదే సమయంలో బొబ్బిలి నుండి విజయనగరం వైపు వెళుతున్న కంటైనర్ లారీ సత్యనారాయణ మోపెడ్ మోటార్ వాహనాన్ని ఢీకొట్టడంతో కర్రీ సత్యనా రాయణ అక్కడికక్కడే మృతిచెందగా మిగిలిన ముగ్గురు రోడ్డుపై తుల్లి పడి గాయాల కావడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి,విశాల్ ,జస్వంత్ , శిరీష ,లను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రభుత్వ వైద్యులు విశాల్ కు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో రామభద్రపురం దరిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఒక గ్రామానికి చెందిన ఇరువురు మృతి చెందడంతో శనివారం గ్రామస్తులు పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని తీవ్రంగా రోదించారు. ప్రమాద సంఘటనపై పట్టణ సిఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన కంటైనర్ డ్రైవర్ను అదుపులో తీసుకొని లారీని స్వాధీనం చేసుకున్నారు. ప్రమాద సంఘటన పైన పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఎస్ సతీష్ కుమార్ విలేకరులకు తెలిపారు.

గుర్లలో అదుపులోనే డయేరియా

ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: గుర్లలో డయేరియా అదుపులోకి వచ్చిందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. గుర్ల లోని వైద్య శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. అక్కడ ప్రజలకు అందుతున్న వైద్య సేవల స్థితిగతులను సమీక్షించి ప్రభుత్వ వైద్య బృందాల కృషిని ప్రశంసించారు. వైద్య సిబ్బంది తక్షణ స్పందన వల్ల పరిస్థితి త్వరగా అదుపులోకి వచ్చిందని ఆయన అన్నారు. అలాగే, గ్రామస్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తాగునీటిని శుభ్రంగా ఉంచుకోవడం, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాటించడం అవసరమని స్పష్టం చేశారు. వర్షాలు కురుస్తున్న పరిస్థితుల్లో తాగునీరు మరింత పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ఇలాంటి ఆరోగ్య సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ సూచనలను పాటించడం అత్యవసరం అని ఆయన సూచించారు. కార్యక్రమంలో చీపురుపల్లి జనసేన ఇన్చార్జి శ్రీనివాస్ అధికారులు ఉన్నారు.

క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజ్జి స్టేడియంలో అండర్ 17 యువతీయువకుల జిల్లా సెలక్షన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా క్రికెట్, హాకీ, త్రోబాల్, జిల్లాస్థాయి ఎంపికలు శనివారం నిర్వహించారు. ఈ క్రీడలకు జిల్లా నలుమూలల నుంచి యువతీ యువకులు వచ్చారు. ఈ కార్యక్రమం టీచర్ ఎమ్మెల్సీ రఘువర్మ ప్రారంభించారు. క్రికెట్ సెలక్షన్లో పురుషులు 130 మంది స్త్రీలు 20 మంది ఎంపికలో పాల్గొన్నారు. అందులో టీం కి 16 మంది యువతీ యువకులను సెలెక్ట్ చేశారు. అలాగే హాకీ క్రీడకు 80 మంది బాలురు 20 మంది బాలికలు పాల్గొన్నారు. త్రో బాల్ సంబంధించి 120 మంది యువకులు, 90 మంది యువతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె కృష్ణంరాజు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థి

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో గర్భం జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అథ్లెటిక్ క్రీడల్లో 3 కిలోమీటర్ల పరుగు పందెంలో 8 తరగతి విద్యార్థి ఎన్.నరేష్ అండర్ 19 జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానం సాధించి. రాష్ట్రస్థాయికు ఎంపికైను. అదేవిధంగా ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థులు 9తరగతి విద్యార్థి పి వివేక్ 400 మీటర్లకు, 9 తరగతి విద్యార్థి వై.ప్రసాద్ 800 మీటర్లకు 8 తరగతి విద్యార్థి ఆర్.వరుణ్ 3000 మీటర్లు కు తృతీయ స్థానాలు జిల్లాస్థాయిలో సాధించారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పిడి పి.పార్థసారథిని విద్యార్థులను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు విద్యార్థులు అభినందించారు.

ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికొదిలేసింది

మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాన్ని గాలికొది లేసిందని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. గుర్లలోని డయేరియా బాధితులను జిల్లాపరిషత్ చైర్మెన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి శనివారం పరామర్శించారు. వందల సంఖ్యలో డయేరియా బాధితులు ఉన్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు మద్యం, ఇసుక మత్తు నుంచి బయటకు రావాలని విమర్శించారు. డయేరియాతో పది మంది మృత్యువాత పడడం బాధాకరమని చెప్పారు. కూటమి ప్రభుత్వం వైద్య ఆరోగ్యరంగాన్ని నిర్వీర్యం చేసిందని తెలిపారు. విజయ నగరం, విశాఖపట్నంలో ప్రభుత్వ ఆసుపత్రు ఉండగా పాఠశాలలో బెంచీలపై వైద్యం అందించడం దారుణమన్నారు. గుర్లలలో డయేరియా పరిస్థితి రాష్ట్రమే కాదు దేశం ఉలిక్కి పడేలా ఉందన్నారు. ఇంకా చుట్టుపక్కల గ్రామాలకు విస్తరిస్తోందన్నారు. వైద్యశిబిరంలో కనీస సౌకర్యాల్లేవని అన్నారు. వైసిపి హయాంలో నాడునేడు కింద సమకూర్చిన సౌకర్యాలను వినియోగి స్తున్నారని వెల్లడించారు. తాము సమకూర్చిన బెంచీలు లేకపోతే నేల మీద పడుకోబెట్టి వైద్యం చేస్తారా అని ప్రశ్నించారు. మందులు కూడా సక్రమంగా సరఫరా జరగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకోవాలని హితవుపలికారు.

విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మౌలిక వసతులు కల్పించండి

మండల న్యాయ సేవాసంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి విద్యార్థినులకు సంక్షేమ అధికారులు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహార మెనూ అమలు చేయాలని పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, వంటగది పరిశుభ్రత పాటించాలని,వ్యక్తి మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ ఆయా సంక్షేమ అధికారులకు సూచించారు. శనివారం మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ పట్టణ పరిధిలో గల ఏసియన్ బ్లైండ్ స్కూల్, ఏపీ గురుకుల పాఠశాల, గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలను సందర్శించారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న మౌలిక వసతుల పైన ఆరా తీశారు.

ఉత్తరాంధ్ర సాగునీటి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై

22న అనకాపల్లిలో ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

ఏపీ రైతు సంఘం పిలుపు

విశాలాంధ్ర-వంగర: ఉత్తరాంధ్రా ప్రాజెక్టుల పూర్తికి ఈ నెల 22న అనకాపల్లిలో తలపెట్టిన ప్రాంతీయ రైతు సదస్సు ను జయప్రదం చేయాలని ఏపీ రైతుసంఘ రాష్ట్ర కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలంలో తోటపల్లి నీరందని గ్రామాలను పరిశీలించి విలేఖర్లతో మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఉత్తరాంధ్ర వెనుకకు నెట్టివేయబడుతుందని అన్ని వనరులు ఉన్నప్పటికీ అల్లుడు నోట్లోశని ఉందన్న చందంగా తయారైందన్నారు. రాష్ట్రంలో పాలిస్తున్న పాలితులు ఎవరైనాప్పటికీ ఉత్తరాంధ్రలో ఉన్న వ్యవసాయ కూలీలను చిన్న, సన్న కారు రైతులను అభివృద్ధి చెందిన ఉభయ గోదావరి, కృష్ణ,గుంటూరు వంటి జిల్లాలలో కూలీల కొరతను తీర్చడానికి ఉత్తరాంధ్రాను అభివృద్ధి కానివ్వకుండా అడ్డుకుంటున్నారని ఈ ప్రాంత పాలకుల నిర్లక్ష్య వైఖరి పై విరుచుకుపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రాంతీయ రైతుసదస్సు కరపత్రం మండలంలో విడుదల చేశారు. సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు నారు జనార్దన్ రావు తో కలిసి అప్పలనాయుడు విడుదల చేశారు.బ్రిటిష్ కాలం నాటి సాగునీటి వనరులు కలిగిన ఉత్తరాంధ్ర నేడు వర్షాల కోసం ఎదురుచూడాల్సిన దీనస్థితికి పాలకులు నెట్టేశారని దీనికిఉదాహరణకు రేగిడి మండలంలో ఉన్నటువంటిసాయన్న చానలే అన్నారు. అదేవిధంగా వంగర మండలంలో తోటపల్లి పాత కాలవ నుండి సుమారు 4000 ఎకరాలకు సాగునీరు అందడం లేదని వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన కొత్తవలస, బంగారు వలస, కొప్పరవలస,రుషింగి తలగాం, శివ్వాం, వంగర, తదితర గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నాయని నీరు ఇచ్చే నాధుడే లేరని ఆయన పాలకుల విధానం పట్ల మండిపడ్డారు. బాబు జగజ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఉత్తరాంధ్ర హక్కుని సుమారు 8 లక్షల ఎకరాలు సాగునీరు 1200 గ్రామాలలో 30 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు కల్పించే సౌలభ్యంన్న ప్రాజెక్టుకు కావలసిన నిధులు మంజూరు చేయటానికి పాలకులకు చేతులు రావడంలేదని దీన్ని సాధించుకోవడం మన హక్కుని ఆయన తెలిపారు. తోటపల్లి కుడి ప్రధాన కాలువ నుండి రేగిడిఆమదాలవలస మండలంలో గల లచ్చన్నవలస, తోకలవలస, బూరాడ, తదితరు గ్రామాలకు చుక్క నీరు కూడా అందడంలేదని,మరి మడ్డువలస రిజర్వాయర్ క్రింద ఆయకట్టు పరిస్థితి కూడా దీనికి భిన్నంగా లేదని, తారకరామా తీర్థసాగరం రిజర్వాయర్ నిర్మాణం ఎక్కడి వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తరాంధ్ర రైతాంగం తరఫున గొంతెత్తి పాలకులను నిలబెట్టాల్సిన అవసరం వచ్చిందని ప్రాథమిక అవగాహన కోసం ప్రాంతీయ సదస్సును అనకాపల్లిలో జరుపుతున్నామని పేర్కొన్నారు.దీనికి పాలకులపై ఒత్తిడి తీసుకురావడానికి ఉత్తరాంధ్ర రైతంగ హక్కులు కాపాడడానికి ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నామని, దీనికి పెద్ద ఎత్తున రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి,సంఘం నాయకులు మక్కా గురు నాయుడు, ధర్మాన రాములు,సూర్యనారాయణ,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల విజేతలకు సత్కారం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : ఇటీవల జాతీయ, రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు చే ఘనంగా సత్కరించారు. శనివారం ఇక్కడ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్నకాలంలో క్రీడాకారులు మరిన్ని పతకాలను సాధించాలని కాంక్షించారు. క్రీడలు చదువులో ఒక భాగంగా ఉండాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విశ్వవిద్యాలయం తరపున జాతీయ స్థాయి విజేతకు రూ.75 వేలు, రాష్ట్ర స్థాయి విజేతలకు రూ.50వేలు నగదు పారితోషికాన్ని అందజేస్తాన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ వెయిట్ లిఫ్టింగ్ విజేతలకు సెంచూరియన్ ఒకహబ్‌గా మారిందన్నారు. అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా క్రీడాకారులు రాణించాలన్నారు. అనంతరం ఆయన జాతీయస్థాయిలో బంగారుపతకం సాధించిన చుక్క శ్రీలక్ష్మిని అభినందిస్తూ రూ.5వేలు నగదు బహుమతిని అందజేశారు. స్పోర్ట్స్ డైరెక్టర్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం తరపున జాతీయ స్థాయి క్రీడా విజేతకు రూ.75 వేలు, రాష్ట్ర స్థాయి విజేతలకు రూ.50వేలు నగదు పారితోషికాన్ని అందజేస్తాన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అనంతరం క్రీడా విజేతలు శ్రీలక్ష్మి, శ్రీపాద శ్రీజ, వి.మౌనిక, బి.ఆదినారాయణ, దాసరి చిరంజీవి, కోచ్ నక్క అర్జున్ ను ఘనంగా సత్కరించారు. కాగా, ఇటీవల హిమాచల్ ప్రదేశ్ లోని రెయిన్ బో ఖేలో ఇండియా రెసిడెన్షియల్ అకాడమిలో నిర్వహించిన జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సెంచూరియన్ విశ్వవిద్యాలయం బిబిఏ విద్యార్థి చుక్క శ్రీలక్ష్మి 81 కిలోల కేటగిరీ విభాగంలో స్నాచ్ 96 కిలోలు, క్లీన్ అండ్ జర్క్ లో 115 కిలోలు కలిపి మొత్తం 211 కిలోలు బరువులెత్తి అంతర్ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం, ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో వెండి పతకం దక్కించుకున్న విషయం విధితమే. రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో భట్టు ఆదినారాయణ రెండు బంగారు పతకాలు దక్కించుకున్నారు. పులి శ్రీపాద శ్రీజ బంగారు, రెండు వెండి పతకాలు సాధించారు. వలసాని మౌనిక బంగారు, వెండి పతకం సాధించింది. దాసరి చిరంజీవి బంగారు, వెండి పతకాలు సాధించారు. ఐక్యూఏసి హెడ్, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ సన్నీడియోల్, డీన్ విజయ్ బాబు, ప్రొఫెసర్ శాంతమ్మ, డీన్ పుష్పలత, బిబిఏ విభాగాధిపతి మోహన్ బాబు, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.నారాయణరావు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

సిబిఎం పాఠశాల స్థలం విక్రయించిన కరస్పాండెంట్ రత్నకుమార్ సస్పెండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : సిబిఎం పాఠశాల స్థలం నిబంధనలకు విరుద్ధంగా విక్రయించిన రత్న కుమార్ ఎట్టకేలకు వేటుపడింది. సిపిఐ, అఖిల భారత విద్యార్థి సమైక్య, ఏఐవైఎఫ్, సిపిఎం, ప్రజాసంఘాల ఐక్యవేదిక, ఎమ్మార్పీఎస్, రైతు కూలి సంఘం, రైతు సంక్షేమ సంఘం నాయకులు ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా సిబిఎం పాఠశాల స్థలం నిబంధనలకు విరుద్ధంగా అమ్మకం చేసిన రత్న కుమార్ కొనుగోలు చేసిన తూముల భాస్కర్ రావు లపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి కేసు నమోదు చేసి స్థలం రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ స్పందించి సీబీఎం స్కూల్ భూబదలాయింపు వ్యవహారంలో అవకతవకలు పాల్పడి నందున కరెస్పాండంట్ ముత్తాబత్తుల రత్నకుమార్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తరువులు జారీ చేశారు. దీంతో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, సిపిఎం, అఖిల భారత విద్యార్థి సమైక్య, అఖిల భారత యువజన సమైక్య, ఎమ్మార్పీఎస్, రైతు సంక్షేమ సంఘం, రైతు కూలి సంఘం, ప్రగతిశీల కార్మిక సమైక్య, తదితర సంఘాలు నాయకులు పోరాటాలతోనే హక్కులు సాధించుకోవచ్చని సమస్యపై స్పందించిన కలెక్టర్ అంబేద్కర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు : ఎస్ఐ దామోదరరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : పోలీస్ రికార్డులలో చెడు నడత గల వారిగా రికార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర్ రావు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల 24 మంది రికార్డెడ్ చెడు నడవడిక గల వారితో కౌన్సిలింగ్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ రికార్డులలో ఇప్పటికే రౌడీషీటర్స్ గా ఉన్న మీరంతా మీ ప్రవర్తనలో మార్పు చేసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్సై కోరారు. ఎటువంటి నేరాలకు పాల్పడిన, ఎటువంటి తగాదాలలో తలదూర్చిన, వారిపై చర్యలు తప్పు అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ సి రమణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

National Institute for Entrepreneurship and Small Business Development (NIESBUD)
(Ministry of Skill Development and Entrepreneurship, Government of India)
Pradhan Mantri Suryaghar Free Electricity Scheme, under
Ministry of New and Renewable Energy (Government of India)
Entrepreneurship-cum-Skill Development Programme on Solar Entrepreneurship
ESDP on Solar Entrepreneurship
9 Day Non Residential Program
Golden opportunity for self employment for interested youth/women
free
Registration Date: 21 October 2024, 11:30 AM
Interview Date: 21 October 2024, 05:00 PM Program
Start Date: 22 October 2024 to 30 October 2024
Age: Minimum 18 years to 50 years
Documents- Passport size photo, Aadhar card, Educational documents
Training Venue: Vagdevi t Solutions
6-189, Opp RTC Bus Stand, Jeypore Road, Gajapathinagaram, Vizianagaram - 535270
Contact : 8074819655, 9963646329
Contact: A-23, Sector-62, Institutional Area, Noida (UP) 201309
Log on: www.niesbud.nic.in

వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర-మెరకముడిదాం: దత్తిరేజేరు మండలం ఎం లింగాలవలస గ్రామానికి చెందిన శనపతి అప్పలనాయుడు 26 ట్రాక్టర్ డ్రైవర్ గా చెల్లాపురం చెందిన గ్రామానికి చెందిన మీసాల వెంకట అప్పలనాయుడు వద్ద పని చేస్తూ ఉండేవాడు. నిన్న ఉదయం శనపతి అప్పలనాయుడు పనిలోనికి వచ్చి మధ్యాహ్నం వరకు పనిచేసి తరువాత అతనే వ్యక్తిగత సమస్యల కారణంగా పతివాడపేట గ్రామ చివర్లో లావేటి సింహాచలం మామిడి తోటలో ఒక చెట్టుకు ఉరి వేసుకుని కనిపించడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యుల సమాచారం మేరకు ఎస్ఐ లోకేష్ కుమార్ పోలీసులు అక్కడ చేరుకుని కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మూడు గ్రామాల్లో పల్లెపండుగ శంకుస్థాపనలు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సింగరాయి సచివాలయం పరిధిలో సింగరాయి,జగ్గయ్యపేట, అరిగిపాలెం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లకు డ్రైనేజీల నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించ తలపెట్టిన పనులకు సంబంధించి ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి గుర్తించిన పనులు మేరకు సీసీ రోడ్లకు డ్రైనేజీలకు నిధులు మంజూరవ్వగా సింగరాయి గ్రామంలో రూ.10లక్షలతో అరిగిపాలెం గ్రామంలో రూ.10 లక్షలు, జగ్గయ్యపేట గ్రామంలోనూ సీసీ రోడ్లు డ్రైనేజీ లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిరుజోగి అమ్మ తల్లి నాయుడు,దుల్ల వెంకటరమణ, నాగిరెడ్డి ముత్యాల నాయుడు,ఆయా గ్రామాల సర్పంచులు నిరుజోగి వెంకటరావు, దుల్ల లక్ష్మి సన్యాసిరావు,వంటాకు రాములమ్మ,ఎంపీటీసీలు రాయవరపు రాజీవ్, తొండవరపు వెంకటరమణ, ఆయా గ్రామాల పెద్దలు, వంటాకు శ్రీను,వంటకు త్రినాధ్, అవతారం, పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యశించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్ఐ రామ గణేష్ వెల్లడించారు. మండలంలోని సతివాడ ఉన్నత పాఠశాల శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టించి చదవాలని చెప్పారు. పెద్దలకు గౌరవించి వారి సూచనలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పారు. మత్తు పానియాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చెప్పారు.

ఆధునిక యుగంలో డయేరియా మరణాలా..!

ఆమ్ ఆద్మీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ ఆగ్రహం

విశాలాంధ్ర-నెల్లిమర్ల : శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ ఆధునిక యుగంలో డయేరియా మరణాలు చోటు చేసుకోవడం ఏంటని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్లలోని వైద్య శిబిరాన్ని ఆయన శనివారం సందర్శించారు. 50 ఏళ్ల క్రితం మందులు అందుబాటులో లేని రోజుల్లో డయేరియా మరణాలు సంభవించడం సహజమని,ఈ ఆధునిక ప్రపంచంలో డయేరియా మరణాలు సంభవించడం చూస్తుంటే ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమైందని పేర్కొన్నారు. డయేరియా కారణంగా ఇప్పటికే 8 మంది ప్రాణాలు కోల్పోయారని, ఇంకా 300 మందికి పైగా తీవ్రమైన విరోచనాలు, వాంతులతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇటువంటి విషమ పరిస్థితి రావడానికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వానికి మద్యం పాలసీపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.30 లక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ పైల రమేష్‌రాజు, ఈశ్వరరావు,తిప్పాన కోటేశ్వరరావు ఉన్నారు.

మిడ్ డే మీల్ పథక అమలుపై జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర-విజయ నగరం టౌన్ :హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి సాయి కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాలు మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె విజయ కళ్యాణి గత రెండు రోజులుగా నగరంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో మిడ్ డే మీల్ మధ్యాహ్న భోజన పథకము అమలులో ఉన్న తీరును, పాఠశాలలో ఉన్న వంట గదులను, స్టోర్ రూములను, ఆకస్మికంగా తనిఖీ చేసినారు. పిల్లలకు అందుతున్న ఆహారము మెనూ ప్రకారము అమలు అవుతున్నదా లేదా అని పరిశీలించారు.నాణ్యమైన బియ్యము,పప్పు, ఆకుకూరలు, గుడ్లు అందుతున్నాయా లేదా అని వివరాలు సేకరించారు. వండిన ఆహారమును రుచి చూశారు.విద్యార్థులను తగినంత ఆహారము పెడుతున్నారా లేదా ఆహారం యొక్క నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.గత రెండు రోజులుగా 10 స్కూళ్లను తనిఖీ చేసినారు. స్కూళ్లలో వంట గదులు అపరిశుభ్రంగా ఉన్నట్టు గుర్తించారు. గుడ్లు ఆఫీసు రూముల్లో నిలవ ఉంచుతున్నట్లు ఉపాధ్యాయులు తెలియజేశారు. వంటచేస్తున్న వంట మనుషుల తో భోజన పథకం, అమలుచేస్తున్న పొదుపు సంఘ కాంట్రాక్టర్లతోమాట్లాడారు. వంటగదిలను పరిశుభ్రంగా ఉంచాలని ఆయాలను వంట మనుషులను హెచ్చరించారు. వంటగదులు పరిశుభ్రంగా లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి మరియు డయేరియాకు గురవుతారని వారిని హెచ్చరించారు.తనిఖీ చేసిన అన్ని స్కూళ్ల యొక్క నివేదికలను హైకోర్టుకు పంపిస్తామని తెలియజేశారు.

జనవాసాల మధ్య వైన్ షాపులు వద్దని మహిళల ఆందోళన

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం మేదరబంద, మార్కెట్ వద్ద మద్యం షాపులు పెట్టడానికి ఆయా సాపు యజమానులు షాపులు ప్రారంభించి అమ్మకాలు చేస్తున్న సంఘటన పైన మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలిపి వైన్ షాపులు పెట్టొద్దని మహిళలు బైఠాయించారు. స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని వైల్డ్ డిమాండ్ చేశారు.

దోచుకోవడానికే పల్లెపండగ ప్రణాళిక

- నిభందనలు అతిక్రమిస్తే ఊరుకునేది లేదు
- జెడ్పీ చైర్మన్ చిన్నశ్రీను హెచ్చరిక

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్రంలో కూటమి నేతలు దోచుకోవడానికే ఈపల్లె పండగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలుస్తోందని జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ఆరోపించారు. జాతీయఉపాధి హామీ పథకం నిధులను పల్లెల అభివృద్ధి పేరుతో విడుదల చేస్తూనే స్థానిక సర్పంచ్‌లను కాదని, కాంట్రాక్టర్ వ్యవస్థను ప్రోత్సహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. శనివారం తన చాంబర్‌లో విలేఖరులతో మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొరతో కలిసి మాట్లాడారు. చట్టంలో నిభందనల మేరకు గ్రామ సర్పంచ్‌కే సర్వాధికారాలు ఉంటాయని, దీనిని అతిక్రమించి కొందరు అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని అన్నారు. ఇటువంటి వారు న్యాయ పరంగా చిక్కులు ఎదుర్కొనవలసి వస్తుందని హెచ్చరించారు. పంచాయతీవ్యవస్థను నిర్వీర్యం చేస్తూ సర్పంచ్‌ను కాదని ఇతరులకు ఏవిదంగా పనులను అప్పగిస్తారో వెల్లడించాలని డిమాండ్ చేసారు. గతంలో తాము ఆర్థికంగా పనులు చేసుకోలేని సర్పంచ్‌ల పంచాయతీలలో వెండర్ వ్యవస్థను ప్రోత్సహించడం జరిగిందని గుర్తు చేసారు. డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విదంగా సర్పంచ్ ఉండగానే ఇతరులు శంఖుస్థాపనలు చేయడం దారుణమన్నారు. అధికారులు జాతీయ ఉపాధి హామీ చట్టం చెప్పిన విదంగా చేయాలని, లేని యెడల తామంతా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాలలో ఉన్న నేతలు శాశ్వతం కాదని,చట్టం శాశ్వతమని అధికారులు గుర్తుంచుకోవాలని సూచించారు.

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీను, మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర

ఎల్‌పిజి దహన వాటిక ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : తోటపాలెం లోని రోటరీ మున్సిపల్ స్మశాన వాటికలో ఎల్ .పి.జి. దహనం వాటిక ను శనివారం ఏర్పాటు చేశారు. కోల్ ఇండియా వారి సి. ఎస్. ఆర్. (సీఎస్ఆర్) ప్రాజెక్టు ను స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోటరీ ఎల్‌పిజి దహన ప్లాటఫోరంలను రోటరీ జిల్లాల పరిధిలో పంపిణీ నిర్వహిస్తున్న సందర్భంగా ఈ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రోటరీ సెంట్రల్ క్లబ్ కార్యదర్శి శంకర్ రెడ్డి తెలిపారు. రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ ఆధ్వర్యంలో విజయనగరం తోటపాలెంలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ వారి శ్మశానంలో నిర్వహిస్తున్న రోటరీ సెంట్రల్ కైలాష్ భూమి లో ఎల్‌పిజి సహాయంతో పనిచేసే గ్యాస్ బర్నర్ సిస్టం ఇక మీదట అందుబాటులో ఉంటుందని శంకర్ రెడ్డి వివరించారు. కేరళ నుంచి వచ్చిన ఫాయద్ బృందం ఈ సిస్టమ్ ను అమర్చి ట్రైల్ రన్ ను నిర్వహించిందని తెలిపారు. సుమారు 15 లక్షల రూపాయలు విలువ కలిగిన ఈ యంత్రం తొలి సారిగా మన విజయనగరంలో ఈ సేవలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. కలిపి ను తగ్గించే దిశగా, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈ పద్ధతిని ఉత్తమ మయినదని భావించి ఏర్పాటు చేసినట్లు కైలాష్ భూమి ఛైర్మన్ %యూచీ% మూర్తి చెప్పారు. రోటరీ గవర్నర్ డా. వేంకటేశ్వర రావు, పూర్వ గవర్నర్లు మడిపల్లి రామారావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయకృష్ణ, పూర్వ ఛైర్మన్ జి.శివ కుమార్, రోటరీ క్లబ్ విజయనగరం సెంట్రల్ సెక్రటరీ శంకర్ రెడ్డి. క్లబ్ మెంబర్స్ పాల్గొన్నారు.

వెల్దాం పాఠశాల సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు వెల్దాం

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి -2 పి.బాల భాస్కరరావు శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు,తరగతి గదులు,టాయిలెట్స్,వంటగది,కిచెన్ గార్డెన్, లతోపాటు విద్యార్థుల తెలుగు, ఇంగ్లీష్ చదివించడం,రాయించడం,చతుర్విద ప్రక్రియలు చేయించారు. అనంతరం శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యహాన్న బడి భోజనం వంటకాల రుచిని పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

21న దేవాంగ సంఘం నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 21వ తేదీన పుచ్చల వీధిలో దేవాంగ సంఘ నూతన భవన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించ నున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పు ప్రకాష్ రావు పేర్కొన్నారు. పుచ్చల వీధి లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సంఘం ప్రతినిధులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవనం ప్రారం భోత్సవానికి తిరుపతి దేవాంగ సత్రం అధ్యక్షులు బొమ్మన దుర్గాప్రసాదరావు వస్తున్నారని చెప్పారు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మీడియా సమావేశంలో వైయస్సార్సీపి పట్టణ అధ్యక్షుడు ఆసపు వేణు జిల్లా ప్రధాన కార్యదర్శి కె లక్ష్మి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో నేటితో పల్లెపండగ శంఖస్థాపనలు పూర్తి

విశాలాంధ్ర-జామి: మండలంలో నేటితో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పల్లె పండగా కార్యక్రమంలో భాగంగా శంఖుస్థాపనలు పూర్తి కానున్నాయి. శనివారం మండలంలోని రామయ్యపాలెం, గొడుకొమ్ము, అలమండ, శిరికిపాలెం పంచాయతీలలో శంఖుస్థాపనలు నిర్వహించారు. ఎంపిడివో నీలం అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండల టీడీపీ నేతలు పాల్గొన్నారు. గ్రామాలలో అవసరం మేరకు గుర్తించిన సిసిరోడ్లును పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఎంపిడివో తెలిపారు.

రూ. 1.40కోట్లుతో యాతపాలెంనుంచి చెరువులోపలకు బిటి రహదారి

మండలంలోని ఎన్నో ఏళ్ళగా ఎదురు చూసిన యాతపాలంనుంచి అన్నంరాజుపేట పంచాయతీ చెరువులోపల గ్రామం వరకు బిటి రోడ్‌ను త్వరలో నిర్మించనున్నారు. ఈరహదారి నిమిత్తం రూ. 1.40కోట్లును ప్రభుత్వం మంజూరు చేసింది. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన శంఖుస్థాపన కార్యక్రమంలో భాగంగా ఈరహదారికి రాష్ట్ర మంత్రి వర్యులు కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా శంఖుస్థాపనను శుక్రవారం రాత్రి చేయించారు. ఈకార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు, ప్రధాన కార్యదర్శులు వర్రిరమణ, దనియాల పైడిరాజు, స్థానిక నేతలు బండారు పెదబాబు, కొత్తలి సూర్యారావు, ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను,రెడ్డి పైడిబాబు,మాకిరెడ్డి శ్రీలక్ష్మి, బండారుజగన్నాధం, దరిమిరెడ్డి నరిసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శారీరక, మానసిక ధృఢత్వం పెంపొందించుకుందాం

మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ

విశాలాంధ్ర-రాజాం : రాజాం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో, రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయిప్రశాంత్, ప్రిన్సిపల్ విజయలక్ష్మి, శ్రీను మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులతో శివకృష్ణ ప్రసంగిస్తూ, ప్రతీ ఒక్కరూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని, బాల్యంనుండే మంచి ఆహారాన్ని తీసుకుంటూ ప్రతిరోజు క్రమం తప్పకుండా కొంత సమయం ఆటలు ఆడటం, వ్యాయామం, ధ్యానం లాంటివి చేయడం, మహాత్ముల జీవిత చరిత్రలు తెలుసుకుంటూ వారిని ఆదర్శంగా తీసుకుని కష్ట సుఖాలకు అతీతంగా వుంటూ, ఎల్లప్పుడూ దైర్యంగా ఉంటూ, గొప్ప గొప్ప లక్ష్యాలను ఏర్పరుచుకుని నిరంతర కృషితో ముందుకు సాగాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ తెలియచేశారు.

నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

ఏడి చలపతిరావు

విశాలాంధ్ర-వేపాడ: గొర్రెలు, మేకల పెంపకందారులంతా నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని శృంగవరపుకోట ఏరియా పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.చలపతిరావు కోరారు. మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరంతో పాటు నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ,గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు త్రాగించడం వల్ల గొర్రె పొట్టలో ఉన్న జలగలు నిర్మూలన జరిగి, గొర్రెలు బాగా బరువు పెరిగి సకాలంలో చూడి కడతాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ మందులను గొర్రెల పెంపకం దారులు వినియోగించుకోవాలని కోరారు.ముఖ్యంగా ఎస్.కోట డివిజన్ పరిధిలోని 57,507 గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు పట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,ఈనెల 31వ తేదీలోగా కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు.కుమ్మపల్లి గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో 30 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు 20 పశువులకు సాధారణ చికిత్సలు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి తో పాటు వేపాడ పశు వైద్యాధికారి బి. సింహాచలం నాయుడు,సిబ్బంది పాల్గొన్నారు.

నీలకంఠ రాజపురం గ్రామ సభలో 17 ఫిర్యాదుల స్వీకరణ : తహసిల్దారు రాములమ్మ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని నీలకంఠ రాజపురం గ్రామంలో శనివారం రీ సర్వే భూ సమస్యల పరిష్కార వేదికగా నిర్వహించిన గ్రామసభలో 17మంది రైతుల నుండి ఫిర్యాదులు వచ్చాయని తహసిల్దార్ జే.రాములమ్మ తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో నిర్వహించిన రీ-సర్వేలలో అక్రమాలు జరిగాయి అంటూ వచ్చిన ఫిర్యాదుల మేరకు గ్రామంలో 17మంది రైతుల నుండి ఫిర్యాదులు అందాయన్నారు.ఈ మేరకు రైతుల వ్యక్తిగత ఖాతాలకు సంబంధించి తప్పులు సరిదిద్దాలంటూ 12 మంది రైతుల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు.అలాగే జాయింట్ ఖాతాకు సంబంధించి ఇద్దరు రైతుల నుండి, ముటేషన్ సంబంధించి ఇద్దరు రైతులు నుండి ఫిర్యాదులు అంది అన్నారు.ఈ సమస్యలు రీ-సర్వే చేయడం వలన వచ్చిన సమస్యలని వీటిపై సమగ్ర విచారణ జరిపి జిల్లా అధికా రులకు నివేదించడం జరుగుతుందని ఈ దరఖాస్తులను విచారించి రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ వి.వి.చినరాము నాయుడు, గ్రామ సర్పంచ్ జి.దేవి, టిడిపి మండల ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ వి.జగ్గిబాబు,ఉప తహసీల్దారు కె సన్యాసినాయుడు, వీఆర్వో తాతారావు, రీ-సర్వే సిబ్బంది, సచివాలయ సర్వేయర్లు గ్రామ రైతులు పాల్గొన్నారు..

జనవాసాల మధ్య ఉన్న మద్యం షాపులు ఎత్తివేయాలని ఎమ్మెల్యే బేబీ నాయన కు వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం మెయిన్ మార్కెట్ మరియు జనావాసాల మధ్య శ్రీలక్ష్మీ వైన్ షాప్ ను వెంటనే తొలగించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఆ ప్రాంతంలో ఉన్న మహిళలు శనివారం రాత్రి కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ బేబీనాయన ను కలిసి వినతి పత్రం అందజేశారు.

రైతుల సమస్యలు పరిష్కారం కొరకే గ్రామ సభలు

ఆర్డిఓ ఏవిఎస్ మోహన్ రావు

విశాలాంధ్ర-మెంటాడ: గత ప్రభుత్వంలో నిర్వహించిన భూసర్వేలో అనేక అవతవకులు ఏర్పడ్డాయని తద్వారా అనేకమంది రైతులు ఆందోళన చెందుతుండడం తో నేటి ప్రభుత్వం రైతుల భూముల పరిష్కార దిశగా గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగినదని రైతులు సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని బొబ్బిలి ఆర్డిఓ ఏవిఎస్ మోహన్ రావు అన్నారు. మండలంలోని ఉద్దంగి పంచాయితీలో శనివారం నిర్వహించిన గ్రామసభలో ఆర్డీవో పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులు ఎవరైనా తవ భూములపై ఇటువంటి సందేహాలు ఉంటే నేరుగా ఫిర్యాదు చేసినట్లయితే వాటిని వెంటనే పరిష్కరించి తగు చర్యలు చేపడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలో అనేక గ్రామాలలో భూ సర్వే అయినా గ్రామాల్లో ప్రతి రైతు ఈ సభలను సద్వినియోగం చేసుకుంటు న్నారని అలాగే గ్రామస్థాయిలో ఎటువంటి భూ సమస్య అయినా ఫిర్యాదును బట్టి రీ సర్వే నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కోరాడ శ్రీనివాసరావు, సర్వే నారాయణరావు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఆశయ అధ్యక్షునికి గాయాలు

- అపస్మారక స్థితిలో రెడ్డి రమణ
- 24 గంటలు దాటితే కాని చెప్పలేము అంటున్న వైద్యులు

విశాలాంధ్ర-గరివిడి: చీపురుపల్లి పట్టణంలోని జి అగ్రహారం కి చెందిన ఆశయ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి రమణ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. 24 గంటల సమయం దాటితే గాని ఆయన ఆరోగ్య పరిస్థితి చెప్పలేమని వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదం గరివిడి మండలంలో అప్పనవలస, జి సిగడా మండలం ఉల్లి వలస గ్రామ సమీపం లో ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి గరివిడి మండలం, జి.సి గడం మండలం పోలీసులు చేరుకున్నారు. ప్రమాదం జరుగు స్థలం మండల పరిధిలోకి రావడంతో ఆయా పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు. రెడ్ రమణ చీపురుపల్లి నుంచి రాజాం వైపుగా ఆయన కుమారున్ని తీసుకొని టు వీలర్ వాహనంపై వెళ్తున్నాడు. రాజా వైపు నుంచి వస్తున్న టాటా మ్యాజిక్ వాహనం టు వీలర్ ని బలంగా ఢీ కొట్టడంతో రెడ్డి రమణ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. ముక్కు చెవులు నోటి ద్వారా తీవ్ర రక్తస్రావం అయ్యింది. ఆయన్ని విజయనగరం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలియచేశారు. తలకి తీవ్రమైన గాయాలు తగలడం వల్ల ముక్కుంట, చెవిలో నుంచి బ్లడ్ రావడం ఆయన ప్రస్తుతం వ్యక్తులను పోల్చుకోలేని పరిస్థితిలో ఉన్నారని వైద్యులు అయనకు వెంటనే బ్రెయిన్ సర్జరీ చెయ్యాలని తెలియజేశారు . ఇంకా ఏమి చెప్పలేమని వైద్యులు వివరించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా లేదని వైద్యులు సూచించారు. రెడ్డి రమణ గత 25 సంవత్సరాల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలను తమ సొంత నిధులతో ఖర్చు చేస్తూ సహాయ స్వచ్ఛంద సేవా సంస్థ పేరు మీదన ఆయన సేవలందిస్తున్నారు. ఆయన ఎన్నో రక్తదాన శిబిరాలు, అనాధలకు, భోజనం, వసతి ఏర్పాటు, ప్రకృతి పరిరక్షణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ప్రతి వినాయక చవితికి ప్రకృతి కాలుష్యం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులను వేల సంఖ్యలో పంపిణీ చేస్తారు. మొబైల్ బైక్ లైబ్రరీ ద్వారా ప్రతి గ్రామంలోనూ పాఠశాలలకు, ప్రజలు ఉండే చోటకు ఎన్నో పుస్తకాలను తీసుకువెళ్లి అక్కడ చదివిస్తున్నారు. అత్యవసర సమయంలో ఎవరికి రక్తం అవసరమైన ఉచితంగానే వారికి రక్త నిల్వలను అందిస్తుంటారు. అతను జిఎంఆర్ సంస్థలో ఓ చిన్న చిరు ఉద్యోగిగా పనిచేస్తూ సగం జీతమును కుటుంబానికి మిగిలిన సగం జీతం సమాజానికి ఖర్చు చేస్తున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఉండే బిక్షగాళ్లకు దుప్పట్లు, బట్టలు, ఆహారం అందిస్తుంటారు. స్కూలు కాలేజీలకు వెళ్లి విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తుంటారు. ఆయన సేవలను గత 25 సంవత్సరాలుగా అందిస్తున్నారు. ఆయన చేసిన సేవలు వర్ణనతీతం. ఆయనకి ఈ ప్రమాదం జరగడంతో చీపురుపల్లి నియోజకవర్గంలోని ప్రజలంతా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని తిరిగి ఇంటికి రావాలని ఎన్నో వేలమంది ఆయన కోసం దేవున్ని ప్రార్థిస్తున్నారు. ఆయనకు రాష్ట్రస్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ ఎన్నో సేవ పురస్కారాలు అవార్డులు అందుకున్నారు. ఆయనకు ఇలా జరగడంతో ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రతినిధులు హాస్పిటల్ వద్దకు చేరుకుంటున్నారు. ఆయన్ను ఎలా అయినా కాపాడుకోవాలని పరితపిస్తున్నారు.

ఉచిత టైలరింగ్ స్వయం ఉపాధి శిక్షణా కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-బొబ్బిలి : అభిమాని ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రెడ్డి రాజగోపాల్ నాయుడు ఆధ్వర్యంలో స్వయం ఉపాధి టైలరింగ్ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని పట్టణం తారక రామా కాలనీ నందు డాక్టర్ . కోటగిరి వెంకట అప్పారావు , కానుగంటి రామకృష్ణ , ప్రతినిధి సుభంద ఫౌండేషన్, రెడ్డి రాజగోపాల నాయుడు, ఫౌండర్ అభిమాని ఫౌండేషన్, నిర్వాహకులు శనివారం. 98 మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. 2023లో ఉన్న గున్న తోట వలస ప్రాంతీయ కార్యాలయం నుంచి సుమారు 320 మందికి ఉచితంగా శిక్షణ , 2024వ సంవత్సరంలో కూడా 300 మందికి శిక్షణలు ఇవ్వనున్నామని రాజగోపాల్ నాయుడు తెలిపారు. స్వశక్తితో మహిళలు ముందుకు రావాలని వారి గృహ అవసరాల ఖర్చులను ఈ టైలరింగ్ ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చని కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని డాక్టర్ కోటగిరి వెంకట అప్పారావు అన్నారు. సుబంధ ఫౌండేషన్ అమెరికా సభ్యులు రామకృష్ణ మాట్లాడు తు మహిళలు ముందుకు వస్తే వారికి స్వయం ఉపాధి కల్పనాకై తాము కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అందులకు మీరందరూ కూడా ఒక శక్తిగా అవతరించాలని అన్నారు. అభిమాని ఫౌండేషన్ అనేక ప్రజా సంక్షేమ సేవలను అందిస్తుందని రెడ్డి రాజగోపాల్ నాయుడుని అభినందించినారు.